వర్తుతుంటే ఇరవై సంవత్సరాలక్రితం మీరందరూ తీయించుకొన్న ఫోటో మాకు కనిపించింది. దానిక్రిందఉన్న స్టాంపునుబట్టి ఆ ఫోటో తీసినవారితో భోగట్టాచేసి అన్ని విషయాలు తెలుసుకొన్నాను. ఆ పిల్లను చూచే దిక్కులేక మా ఇంటికి తీసికొని వచ్చాను. బంధువు లున్నట్లు ఈ పిల్లకు తెలియదు. నాకు పిల్లలు లేరు. మీరు అనుమతిస్తే ఆమెను నా కూతుర్ని చేసుకొంటాను. మీ వద్దకు పంపమంటే నేను మీ వద్దకు తీసికొని వస్తాను. జవాబుకొరకు ఎదురు చూస్తూన్నాను.

నమస్కారములు.
ఇట్లు,
బుచ్చి రామయ్య.'

"అత్తయ్యా! సరోజాదేవం టే మామయ్య చెల్లెలేకదూ" అని అడిగాడు శేఖర్.

అవునన్నట్లు సుభద్ర తలూపింది.

"అయితే-చిన్నాన్న ఏమయ్యాడూ?"

"ఏమో?"

"అత్తయ్యా - మనం వెంటనే ఆమెను తీసికొనిరావాలి - దగ్గరబంధువును వదులుకుంటామా" అన్నాడు శేఖర్.

"రవీ, ఎప్పుడు వెళతావురా" అంది సుభద్రమ్మ బొంగురుపోయిన కంఠంతో.

తల్లి దుఃఖాన్ని గ్రహించిన రవి "నీ ఇష్టం అమ్మా-నీవూ రా కూడదా" అన్నాడు.

"నేను రాలేనురా."

"మనిద్దరం పోదాముురా" అన్నాడు శేఖర్.

## 2

ఎన్నడూ తనింటికి కారు రానందున బుచ్చిరామయ్య కొంత కంగారుతో వీధిలోకి వచ్చాడు. రవి, శేఖర్ కారులోంచి దిగారు. ఆ యువకులను చూచి "రండి బాబు—ఏం పనిమీద వచ్చారు" అన్నాడు బుచ్చిరామయ్య.

రవి ముందుకు వచ్చి నమస్కరించి "నేను సుభద్రమ్మగారి అబ్బాయిని—వీడు మా బావ" అని పరిచయం చేసికొన్నాడు.

బుచ్చి రామయ్య సంతోషంతో ఉక్కిరి బిక్కిరై "రండి బాబు—లోనికి" అంటూ మహాగౌరవంతో లోనికి తీసికొని వెళ్ళాడు.

"ఏమేవ్—బంధువులు వచ్చారు—ఇలా రా" అని కేకలేశాడు. పార్వతమ్మ చేస్తూన్న పని ఆపుచేసి వీధిలోకి వచ్చింది.

"వీ రెవ రనుకున్నావ్—సుభద్రమ్మగారి అబ్బాయి, వారి బావాను" అంటూ రవిని శేఖర్ని పరిచయం చేశాడు.

వారామెకు నమస్కారం చేశారు. పార్వతమ్మ గబగబా ప్రక్కనున్న మంచంవాల్చి కూర్చోమంది.

పార్వతమ్మ వెనుక నుంచున్న సరళను చూచి—శేఖర్ "ఈమేనాండి—మా చెల్లి సరళా" అని అడిగాడు.

"అవును—నాయనా—అమ్మా! సరళా-ఇలా రామ్మా—సిగ్గు పడతావేం—వీరు పరాయివాళ్ళా—మన ఆత్మీయులమ్మా" అని సరళను దగ్గరకు పిలిచాడు బుచ్చి రామయ్య.

సరళవచ్చి ఆయన ప్రక్క నుంచుంది.

రవి రెప్పవాల్చకుండా సరళవైపు చూస్తూన్నాడు. సరళ రవి వైపు చూసి తన వంకే చూస్తూన్నాడని గ్రహించి తలదాచుకొంది.

"చూడు తల్లీ! వీరు నీకు బావవుతారు. ఆయన అన్నయ్యవుతారు" అని అన్నాడు.

సరళ వాళ్ళిద్దరికి నమస్కరించింది.

"బాబూ! అమ్మగార్ని తీసికొని రాలేకపోయారా" అన్నాడు బుచ్చి రామయ్య.

"అమ్మకు వంట్లో బాగుండలేదండి."

"నాన్నగారుపోయి అయిదు సంవత్సరాలైయిందనుకొంటాను" అన్నాడు బుచ్చి రామయ్య.

"మీ కెలా తెలుసండి?"

"కాకినాడలో ఫోటోగ్రాఫర్ చెప్పాడు మీ ఇంటి సంగతు లన్నీ. అతనికి మీరు బాగా తెలుసట కదూ?"

"రాఘవరావాండి?"

"ఆఁ ఆయనే నాయనా! నాకు మీ సమాచారం ఇచ్చింది."

శేఖర్ పేపరులో లీనమైపోయాడు.

"ఇదిగోనండి—మా అమ్మగారు ఉత్తరాన్ని మీ కిమ్మన్నారు" అంటూ రవి ఉత్తరాన్ని ఇచ్చాడు.

ఉత్తరాన్ని పూర్తిగా చదివి "అయితే బాబూ! మీ అమ్మగారు ఉత్తరం వ్రాయకపోతే మీ అమ్మాయిని నే నివ్వనా?" అన్నాడు నవ్వుతూ బుచ్చిరామయ్య. పార్వతమ్మ గ్లాసులతో చల్లని మజ్జిగ తీసికొని వచ్చి రవికి శేఖర్ కి ఇచ్చింది.

బుచ్చి రామయ్యను లోనికి రమ్మని పార్వతమ్మ సైగ చేసింది.

బుచ్చి రామయ్య రావడంతడవుగా "అలా మాటలు చెప్పుకుంటూ కూర్చుంటే—కూరా నారా ఎట్లా. అసలే పట్నవాసస్థులు. ఏం మనుషులండీ బాబూ మీరు? బజారుకు పోయి ఏదో చూడండి" అని చెప్పి వెడుతూ మళ్ళీ వెనక్కువచ్చి "మంచి మామిడిపళ్ళు-పట్టుకురండి" అని చెప్పి పనిలో మళ్ళీ నిమగ్నురాలయింది.

బుచ్చిరామయ్య తల గోక్కుంటూ "మాటలమధ్య మర్చిపోయానుసుమా!" అనుకొంటూ పంచె బిగించి బజారులోకి ఉడాయించాడు.

భాస్కరుడు క్రిందకు దిగజారిపోయాడు.


### డాక్టర్ డిగ్రీ పొందండి !

ఇంటిలో తీరిక గా కూర్చొని వుండే వ్యాసు, పోస్టల్ ట్యూషన్ పొంది, ప్రభుత్వ రెజిస్ట్రేషన్ పొందిన కాలేజి ద్వారా మీరు డిప్లొమా పొందవచ్చును. ఉచిత ప్రాస్పెక్టస్ కు వ్రాయండి.

Indian Homoeopathic College
(AWM) Jullundur City.



## తరచుగా మూత్రవిసర్జన

తరచుగా మూత్రము వెలువడుట మిక్కిలి ప్రమాదకరమైన చిహ్నము. శరీరాన్ని గుల్ల చేయడమే కాకుండా ఈవ్యాధి, తనబంధలో చిక్కినవారిని అగోజు కాగోజు మృత్యువుకు ఆసన్ను ని చేయును. ప్రథమదశలో శారీరక మానసిక శ్రమలకు యిచ్ఛగించకుండుట, నడుములో నొప్పి, చూపుమాంద్యము, తొడల్లో నమ్మరి, నరముల బలహీనతతో యీ వ్యాధి పొడచూపును. పై లక్షణములతో కూడిన వ్యాధికి వెంటనే తగిన చికిత్స చేయించకున్నచో, అధికదాహం, ఆకలి, గొంతు నోరు యెండుట, దురదలు, కాళ్ళలో పగుళ్ళు, తూకం తగ్గడం, శరీరమంతా పోట్లు, కీళ్ళ నొప్పులు, కంటిపొరలు, క్షయ, గడ్డలు, రాచపుండ్లు. ఇట్టి భయంకర బాధాకరమైన వ్యాధులు యెన్నో సంభవింపవచ్చును.

"వీనస్ ఛారమ్" మాత్రలు వాడి అనేక వేల మంది తమబాధలనుండినివారణపొంది మృత్యుకరాళమునుండి రక్షింపబడిరి. "వీనస్ ఛారమ్" శాస్త్రీయ పద్ధతులమీద ప్రాచీన యూనాని వైద్యవిధానం ప్రకారం అమూల్య ఓషధుల శాకపదార్థముల, స్వాభావిక క్షారముల సారముతో తయారైనవి. "అమిత దాహముతగ్గి... పలుమారు మూత్రవిసర్జన చేయు అవసరము 2 లేక 8 రోజులలోనే మీకు చాలాభాగము నివారణమగును. కొద్ది రోజులలోనే మీకు సగానికిపైగా స్వస్థత చేకూరిన ట్లనిపించును. "వీనస్ఛారమ్" కొద్దివ్యయముతో సుఖముగా, తేలికగా సేవించవచ్చును. దీనికి ప్రత్యేక పథ్యము లేదు. నిరాహారముతోనుండే అవసరంలేదు. రోగురు పుష్టికరమైన ఆహారము తినేందుకై రోగులు ఇదివరకటికంటే ఎక్కువ రకాల ఆహారపదార్థములు తీసికొనవచ్చును. వివరములుగల ఇంగ్లీషుకరపత్రములు అడిగినచో ఉచితముగా పంపబడును.

వెల : 50 మాత్రల సీసా రు. 6-75. ప్యాకింగు పేస్టేజి ఉచితము. లభించు స్థలము :

Venus Research Laboratory (A. P. W)
P O Box No. 587, Calcutta.

ద్వారంవద్దకు సరళ వచ్చి నెమ్మదిగా అంది: "అన్నయ్యా, స్నానానికి లేవరూ" అని.

శేఖర్ లేచి నవ్వుతూ అన్నాడు: "చెల్లీ నన్ను పిలిచావు కాని మీ బావను పిలవలేదేం! వాడి కన్నం పెట్టవేమిటి?"

సరళ అంది చిన్నగా నవ్వుతూ "నీవు తీసికొనిరా అన్నయ్యా" అని.

రవి సరళవైపు చూడగానే లోనికి పారిపోయింది.

"బాబూ! ఇది పల్లెటూరు. మీకు తగిన విధంగా తయారు చెయ్యలేక పోయినాం! మరేం అనుకోకండి" అంది పార్వతమ్మ వడ్డిస్తూ.

నిజానికి అన్ని పదార్థాలు చాలా రుచిగా ఉన్నాయ్.

"అదేమిటండి అలా అంటారు. ఇంత చక్కగా ఉంటేను" అన్నాడు శేఖర్.

సరళ గారెలు తీసికొనివచ్చి రవి ఆకులో రెండు వేసి మరి రెండు వేయబోతే చెయ్యి అడ్డుపెట్టి "చాలు సరళా చాలు. వాడికి వెయ్యి మరి నాలుగు-వాడికి బలే యిష్టం" అన్నాడు నవ్వుతూ.

"ఒరేయి-ఒరేయి నాకా నీకా – అరిపిసుగా."

సరళ శేఖర్ విస్తరిలో రెండువేసి వెళ్ళిపోతూ రవి విస్తరిలో మరి నాలుగువేసి వెళ్లిపోయింది నవ్వుతూ.

అంతా గల్లున నవ్వారు. రవీ వాళ్ళతో కలిశాడు.

"నవ్వడంకాదురా, చిట్టినాన్నా. అవి అన్నీ తినాలి తెలుసా" అన్నాడు శేఖర్ నవ్వుతూ.

మళ్ళీ అంతా నవ్వారు.

# సరళ రేఖ

పెరుగుతో అన్నం కలుపుతున్న రవిని చూచి "బాబూ, నీకు చెల్లెలుందికదూ!" అన్నాడు బుచ్చిరామయ్య.

"ఉందండి. వీధిబడిలో చదువుతూంది."

"వసపిటండి" అన్నాడు శేఖర్.

"అయితే సరళకు కాలక్షేపంఅన్నమాట."

పెరటిలో మల్లె పందిరి క్రింద రెండు మంచాలు రవికి, శేఖర్‌కు వేశారు. రవి వెల్లకిలా పడుకొని కదలిపోతున్న మేఘాల్ని చూస్తున్నాడు. చక్కటి చిక్కటి వెన్నెల. మల్లెల సువాసన. చల్లటి పిల్ల గాలి. శరీరాన్ని గిలిగింతలు పెడుతున్నాయ్. శేఖర్ సిగరెట్లకై ఊరిమీద పడ్డాడు. వెళ్ళి గంట పైనే అయింది. ఇంకా రాలేదు.

రవి సరళగురించే ఆలోచిస్తున్నాడు. కాంతివంతమైన ముఖం. బంగారుచాయగల శరీరం. అద్దాలవంటి చెక్కిళ్లు. సౌకుమార్యం సౌందర్యం ఆమె సొత్తు. ఆమె ముఖబింబం, మాటతీరు, నడవడిక అన్నీ ఆద్యంతం జ్ఞాపకం వస్తున్నాయ్. ఆమె సముఖంలో ఏదో విచిత్రమైన అనుభవం కలిగింది. ఆమెను తనదాన్నిగా చేసుకోవాలన్న కోరిక అతని హృదయంలో స్థిరంగా నిలిచిపోయింది.

అతని క్లాసుమేట్సు అందమైనవారే – సుమన అందమైనదే. కానీ ఈమె ముందు వాళ్ళు ఎందుకూ పనికిరారు. లేడిపిల్లలా తిరుగుతుంది. అమ్మ సరళను చూచిందంటే వదిలిపెట్టుతుందా! గాజులు గలగలమన్నాయ్. అతని ఆలోచనలకు బ్రేకు పడింది.

"బావా! పాలు..." అంది నెమ్మదిగా.

"ఆహాఁ...నన్ను పిలవడానికి నీకు మాటలు రావేమో అనుకొన్నాను. మాటలు వచ్చాయ్."

ఆమె నవ్వింది.

"అన్నయ్య లేడా?"

"సిగరెట్లు తేవడానికి వెళ్లాడు. వాడి వంతుకూడా తీసికొని రాతాగేస్తా" అన్నాడు మళ్లీ నవ్వుతూ.

సరళ నవ్వుతూ పోబోయింది.

"సరళా!" అని పిల్చాడు.

ఏమన్నట్లు వెనుతిరిగి చూచింది.

"సరళా-మాట ఇట్లారా" అన్నాడు మంచముపైలేచి కూర్చుని.

సరళ నెమ్మదిగా మంచమువద్దకువచ్చింది.

"కూర్చో" అని చేయి పట్టుకొని మంచముపై కూర్చోబెట్టాడు.

"సరోజత్త చనిపోయేముందు అమ్మతో గాని, నాతోగాని ఏమన్నా చెప్పమని చెప్పిందా?"

"బంధువులున్నట్లే అమ్మ నాతో చెప్పలేదు" అంది నెమ్మదిగా.


"అవును. ఎందుకు చెప్తుంది. మమ్మల్ని పూర్తిగా మర్చిపోయింది. ఇంత దగ్గరలో ఉండికూడా మాకు తెలియకుండా వెళ్ళిపోయింది."

"మీ నాన్న ఏమయ్యాడు?"

"నాన్న కారు ప్రమాదంలో చనిపోయిన తర్వాతే ఈ ఊరు వచ్చాం. అప్పట్నుంచి అమ్మ ఆరోగ్యం పాడైపోయింది" అంటూ ఏడుస్తూంది సరళ.

"సరళా! అయిపోయిం తర్వాత ఏడ్చి ఏం లాభం. నీకేం భయంలేదు. మేము లేమూ" అని ఓదార్చాడు.


## తెలుసుకొని బాగుపడండి




దాంపత్య సుఖాలు అనుభవించుచు గూడ, గర్భము రకుండుటకుగాను అనేక దేశాలలోని ప్రముఖ డాక్టర్లు కనిపెట్టిన సరికొత్త 60 మార్గాలు "సంతానం" అనే తెలుగు పుస్తకంలో వున్నాయి. అవుసరం లేనపుడు గర్భంరాకుండా చేసే 60 మార్గాలు, సుఖ ప్రసవానికి గర్భిణీలు ముందుగా తీసుకోవలసిన జాగ్రత్తలు, పసిబిడ్డలను పుష్టిగా, ఆరోగ్యంగా ఎక్కువ ఖర్చు లేకుండ పెంచే మార్గాలు బొమ్మలతో సహా ఉన్నాయి. సంసార సమస్యలు తీర్చడానికి ఆధారపడతగిన పుస్తకరాజము. ఈ అద్భుతగ్రంథాన్ని మీరు చదివితీరాలి. రచన: వి. యస్. మూర్తి, యం. ఏ., వెల రు 3–50. పోస్టుఖర్చులు ఉచితం. "మూర్తి & వినాయకం" 83, పీటర్సు రోడ్, మద్రాసు-14 కు ఉత్తరం వ్రాస్తే వెంటనే మీకు వి. పి. పోస్టుద్వారా పంపబడును.

SWASTIK

సరళ మాట్లాడలేదు. కన్నీళ్లు తుడుచుకొంటూంది.

"సరళా—రేపే ప్రయాణం. అన్నీ సర్దుకో" అన్నాడు.

"చూడూ! నీకిష్టమే కదూ ఇంటికి రావడానికి" అని అడిగాడు మళ్లీ.

"ఊఁ" అంది తలూపుతూ.

"ఒరేయి రవీ! ఇదిగోరా సిగరెట్" అంటూ ఒక సిగరెట్టు రవికిచ్చి మంచంమీద కూర్చున్నాడు శేఖర్.

రవి సిగరెట్టు వెలిగించి "అబ్బ! ఇదేం సిగరెట్ రా."

"ఇంత మహాపట్టణంలో ఈ సిగరెట్లుకన్న మరేం దొరకలేదు. చుట్టలు మాత్రం కొల్లలు" అన్నాడు నవ్వుతూ శేఖర్.

"ఏం ఊరురా బాబూ ఇది!"

"ఏమిటి బాబూ! మా ఊర్ని పొగడుతున్నారు" అంటూ బుచ్చిరామయ్య వచ్చాడు.

"అబ్బే! ఏం లేదండి—మా రవికి మంచి సిగరెట్ దొరకలేదని—కొంచెం పొగడుతున్నాడు" అని చెప్పాడు శేఖర్ నవ్వుతూ.

"పల్లెటూరు బాబూ! పెద్ద పెద్ద ఖరీదుగల సిగరెట్లు—ఎవరు వాడుతారు బాబూ!" అంటూ తన మంచంవద్దకు వెళ్లాడు ఆయన. చంద్రుడు నెమ్మదిగా మబ్బు వెనక్కుపోయాడు.

సరళ పార్వతమ్మకు బుచ్చిరామయ్యకు నమస్కరించింది.

"అమ్మా! దేవుడు నీకు మేలు చేస్తాడు" అని దీవించాడు ఆయన.

"సరళా! మమ్మల్ని మర్చిపోవుగా" అంది పార్వతమ్మ దగ్గరగా తీసికొంటూ.

"అయ్యో! అదేంటి పిన్నీ—మిమ్మల్ని మర్చిపోవడం" అంది కన్నీళ్లు పెట్టుకొంటూ సరళ.

రవి, శేఖర్లు పార్వతమ్మకు బుచ్చి రామయ్యకు నమస్కరించి "మరి వెళ్తామండి" అన్నారు.

"మంచిది నాయనా—ఒకరోజున నేనూ వస్తాను మీ ఇంటికి."

"తప్పకుండా రావాలి—మీరు."

"రా సరళా" అంటూ రవి ముందర దారి తీశాడు. సరళ కారులో కూర్చోగానే కారు కదిలింది.

ఇంటి ముందాగిన కారును చూచి పాప ఆనందముతో గెంతుతూ "అమ్మా!—అమ్మా! అన్నయ్య, బావ వచ్చారే" అని తల్లిని కేక వేసింది. సుభద్రమ్మ, సూరమ్మ, అప్పన్న అంతా హడావిడిగా వరండాలోకి వచ్చారు.

కారులోంచి దిగి వస్తూన్న సరళను చూచి సుభద్రమ్మ ఏడుస్తూ ముందుకు వచ్చి సరళను కావలించుకొని మరీ గట్టిగా ఏడ్చింది. పాప రవి చేయి పట్టుకొని గుమ్మం వద్ద అలావే ఉండిపోయింది. తర్వాత నెమ్మదిగా తల్లి వద్దకు వెళ్ళి తల్లిని పట్టుకొని తనూ ఏడ్వ మొదలు పెట్టింది.

"అమ్మగారు—లోనికి పదండి" అని సూరమ్మ సుభద్రమ్మను, సరళను లోనికి తీసికొని వెళ్లింది.

సుభద్రమ్మ కన్నీళ్లు తుడుచుకొని "ఏం తల్లీ! ఇంతకాలం ఇక్కడే ఉంటూ కూడా మాకు కబురంపలేదేమి—మీ అమ్మ" అంది బాధతో.

రవి నెమ్మదిగా అన్ని విషయాలు తల్లితో చెప్పాడు.

పాప రేఖ, సరళ కేసి చూస్తుంటే "పాపా, ఎవరనుకొన్నావు—ఆ అత్తయ్య కూతురొస్తూందని చెప్పలా! ఆ అమ్మాయి తెలుసా" అంది సుభద్రమ్మ సరళ తల నిమురుతూ.

"నీ పేరు సరళా తల్లీ" అంది.

"అవునండి" అంది సరళ నెమ్మదిగా.

"అండి—గిండీ అనకు సరళా! నేను నీకు అత్తనవుతాను. నన్ను 'అత్తయ్యా' అని పిలు" అంది కృత్రిమ కోపంతో నవ్వుతూ.

"అలాగేనండి."

"అదిగో మళ్లీ."

"పొరపాటు అత్తయ్యా."

సరళను దగ్గరిగా తీసికొని నొసటపై ముద్దు పెట్టుకొని "పాపా—వదినకు ఇల్లు అంతా చూపించవే" అంది.

"ఏరీ వాళ్లు" అంది అక్కడ రవి శేఖర్లు కనిపించకపోతే.

"అన్నయ్య గదిలో ఉన్నారమ్మా" అంది పాప.

సుభద్రమ్మ అక్కడకు వెళ్ళుతుంటే రవి ఎదురొచ్చాడు. తల్లిని చూడగానే "అమ్మా! శేఖర్ 12 గంటల ట్రెయినుకు అర్జంటుగా వెళ్ళిపోవాలి—భోజనం చేసి వెళ్తాడు—వంటయిందా?" అన్నాడు.

"అదేంరా రవీ, ఏమంత తొందర?" అంది ఆశ్చర్యంతో సుభద్రమ్మ.

"వాళ్ళ టెన్నిస్ టీం బెంగుళూరులో మాచ్ ఆడాలట—వైర్ వచ్చింది, వెంటనే రమ్మని."

"ఎండాకాలంలో ఆటలేమిటిరా?"

"నీకేం తెలుసే ఆటల మజా!...ఆఁ... అయిందా?"


"అయింది."

"వాడు స్నానం చేస్తూన్నాడు. ముందు వాడొక్కడికే పెట్టు" అంటూ రవి తన గదిలోకి వెళ్ళిపోయాడు.

## 3

రోజులు గడుస్తున్నకొలదీ సరళ ఇంటి

(59-వ పేజీ చూడండి)


ఈ న్యాయవాది
మూలవ్యాధితో
బాధపడి
విచారపడుచుండెను.
హెడంజా
ఆయనకు
పూర్తినివారణ
నొసగెను


ఈ గుర్తుగలదే అసలైనది
హెడెంజా మూలశంకను,
నెత్తురు వడుటను, చర్మపు వగుళ్లను
వెంటనే చిరమైన నివారణ కలిగించును.
నొప్పి దురదలను పోగొట్టి మంటను
సుఖముగా మాడునట్లు చేయును.
హెడెంజాలో తిమ్మిరెక్కునట్లు చేయుగల మందు
లేవి లేవు. మరియు వస్త్రములను ఖరాబుచేయదు.
Z-642 TG

లో స్వేచ్ఛగా తిరుగుతూంది. ఆమె వచ్చిన నాటినుంచీ గృహవ్యవహారాలను చక్క పెడుతూంది. ఏం చేసినా ఉల్లాసంగానూ, ఉత్సాహంతో చేసేది. ఆమె మాటల్లో, పని పాటల్లో ఆచారవ్యవహారాలలో ఒక విశిష్టత, సంస్కారం ఉన్నాయి. సరళ మన స్తత్వాన్ని అర్థం చేసుకొని సుభద్రమ్మ విస్తుపోయింది. పొంగిపోయింది. ఆమె హృదయం మీదనుంచి ఒక బరువు తొలగిపోయింది.

రవికి ఒకరోజున ఉత్తరం వచ్చింది.

"రవీ! నీకు ఉత్తరం వచ్చిందిరా" అంది తల్లి.

"సరళా వచ్చేటప్పుడు లెటర్ని తీసుకొని రా." అని పైకి వెళ్లాడు.

సరళ కవర్ని తీసుకొని వచ్చి బల్లపై పెట్టింది.

రవి, "సరళా! ఉత్తరాన్ని చదువు" అంటూ మంచంపై పడుకొన్నాడు. సరళ కవర్ని చించి, ఉత్తరాన్ని చూసి అన్నయ్య వ్రాశాడు" అంది.

"చదువు మరి."

"ఒరేయి ర..."

"ఇదేంటి బావా! ప్రియమయిన బావకు" అని వ్రాయక అంది.

'వాడంతేలే...చదువు."

"నేను ఇంతవరకు వ్రాయక పోవడానికి కారణం తీరికలేక. మేం డబుల్సు ఫైనల్సులో ఓడిపోయాం. సింగిల్సులో నేను గెలిచాను. ఈవాళ నేను తిరిగి మద్రాసు చేరుకొన్నాను. ఇక్కడ అమ్మా వాళ్లు అంతా కులాసాగా ఉన్నారు. నీవు నన్ను సీమనులో ఒక్క మాట అడిగావు-సరళను గురించి."

చదవడం ఆపుచేసి సరళ రవివైపు చూసింది.

"ఫర్వాలేదులే—చదువు" అన్నాడు రవి.

"నేను మనఃపూర్వకంగా చెప్పుతున్నాను. నాకేం కష్టంలేదు. నీవు నిజంగా అదృష్టవంతుడవు. లేకపోతే సరళలాంటి పిల్ల నీకు దొరకదు."

సరళ ఉత్తరాన్ని రవిపై విసరి "నేను చదవను బాబూ" అంటూ పోబోయింది.

రవి గభాలున చెయ్యి చాచి పట్టుకున్నాడు.

"అంత సిగ్గు ఎందుకు సరళా? ఇక్కడెవరున్నారు?"

"నేను చదవను బాబూ."

"అయితే చదువుతాను విను" అని మళ్ళీ అన్నాడు—"ఇది మనిద్దరి భవిష్యత్తుగురించి తెలుసా?"

సరళ మాట్లాడలేదు.

"నాన్నకు యీ విషయం తెలుస్తే మండిపడతాడు. నిజమే. కాని అత్తయ్యకు సరళంటే చాల ఆపేక్షని మొదటి రోజునే తెలుసుకొన్నాను. మా నాన్నకు జడిసి—ఆమెను విడనాడకు. ఇంకా ఈ విషయం ఎవ్వరితోనూ చెప్పలేదు. చెప్పను కూడాను.

# సరళ రేఖ

(37-వ పేజీ తరువాయి)

ఎప్పుడో రావలసిన గొడవలు ఇప్పుడే రావడం మంచిదికాదు. ఆ గొడవలన్నీ అప్పుడే చూసుకొందాం. అత్తయ్య, పాపను అడిగానని చెప్పు. సరళకు నా హృదయపూర్వక అభినందనాలని చెప్పు.

ఇట్లు,
శేఖర్."

రవి ముగించి సరళవైపు చూశాడు. సరళ కిటికీలోంచి పొలాలకేసి చూస్తూంది. గాలికి ముంగురులు నొసటపై రెపరెపలాడుతున్నాయ్.

"ఏమిటి సరళా! అంత దీర్ఘంగా ఆలోచించుతున్నావ్?"

"బావా! మీరు చేస్తూన్న పని మంచిది కాదు. పెదనాన్నకు కోపం వస్తుంది. ఇంత కాలంనుంచి వారు మీపై ఆశలు పెట్టుకొన్నారు. అక్కయ్యనే మీరు చేసుకోండి. నామూలంగా మన కుటుంబంలో కలహాలు రాకూడదు" అంది ప్రబిమాలుతూ.

"అయ్యిందా తమరి ఉపన్యాసం—ఒకరికి కోపం వస్తుందని మన జీవితాలను పాడు చేసుకొంటామా! నాపై వాళ్లు ఆశలుపెట్టుకుంటే అది నా తప్పా? మరి నా ఆశలు ఎవరు తీరుస్తారు? ఇప్పటివరకు వాళ్ళకు నేను మాటివ్వలేదే—పోనీ అమ్మకూడా మామయ్యతో ఈ విషయంలో మాట్లాడలేదే?"

"................"

మాట్లాడవేం?"

"........."

"నీకిష్టం లేదా—నన్ను చేసుకోడానికి?" సరళ తలెత్తి రవికేసి బరువుగా చూసి అంది: "అహా—అదికాదు బావా."

"ఏది కాదు—అనవసరంగా మనస్సు పాడు చేసుకోకు. నీకు ఎందుకు ఇంతభయం. అమ్మ వుంది మనకి తోడు."

"అమ్మకు కోపం వస్తుందేమో"—అంది నెమ్మదిగా.

"ఎంత అమాయకరాలవు సరళా. అమ్మకే ఈ ఉద్దేశం లేకపోతే ఆమె నగలు, చీరలు నీకు ఇస్తుందా? మొన్న నీ పుట్టినరోజున నిన్నెంత చక్కగా తయారుచేసింది? పెళ్ళి కూతురులా." అన్నాడు నవ్వుతూ బుగ్గపై చిటికె వేస్తూ.

"పొండి."

"పోతున్నానులే. ఇంకా కొంచెం సేపు లేగా?"

"బావా! అప్పుడే సెలవులైపోయాయా—మళ్ళీ ఎప్పుడూ రావడం?"

"జనవరిలో" అన్నాడు శేఖర్ పంపిన ఉత్తరాన్ని పెట్టెలో పెడుతూ.

## 4

పక్కపైనుండి లేచి అలవాటు ప్రకారం పాకిస్తాన్ ట్యాంక్ చేసి వస్తూంటే - ఇంటి ముందు బండి ఆగింది, సరళ గుమ్మందగ్గరకు వెళ్ళింది. బండిలోంచి దిగుతున్న మనిషిని చూడగానే ఆ నమాలు పట్టింది. అచ్చం శేఖరన్నయ్యలా ఉన్నాడు. శేఖరు తండ్రిని ఊహించి లోనికి ఒక్కపరుగులో వెళ్లింది.

"అత్తయ్యా - పెద్దనాన్న వస్తున్నారు." అంది సరళ ముఖంకడుక్కొంటున్న సుభద్రమ్మతో.

"ఏ పెద్దనాన్న?"

"శేఖరన్నయ్య నాన్నగారు."

"ఆఁ అన్నయ్య - వచ్చాడు" అంటూ సుభద్ర హాలులోకి వచ్చింది. మొహం తుడుచుకొంటూ.

గంగాధరం లోనికి వచ్చాడు.

"ఆదేమిటన్నయ్యా - ఉత్తరం ముక్కన్నా వ్రాయకుండా వచ్చావు - వదినను కూడా తీసికొని రాలేకపోయావా" అంది తువ్వాలు బుజాన్న వేసుకొంటూ,

"అది వస్తే అక్కడ వాళ్లను చూచే దిక్కెవరు." అంటూ కూర్చున్నాడు ఆయన.

"అమ్మడూ! అమ్మా యేది?"

"పాపా! ఇంకా నిద్రపోతూంది."

"ఎదిగిందా? ఎప్పుడో చూచాను."

"చూద్దువు గాని."

"అమ్మడూ - స్నానానికి నీళ్లుపెట్టమను - ఒళ్లంతా చెమటతో తడిసిపోయింది" అన్నాడు చొక్కా విప్పుతూ,

"సూరమ్మా - సూరమ్మా-"

"అమ్మా..."

"నీళ్లు బాత్ రూంలో పెట్టు - ఆఁ అన్నయ్యా..." అంది సుభద్రమ్మ గంగాధరం తువ్వాలు తీసికొని స్నానానికి దారి తీసాడు.

విద్యార్థి తండ్రి—ఏమండీ చాలా ఆశ్చర్యంగా ఉంది. ఈ వేళ మా అబ్బాయితో 'వెర్రి గుడ్డు' అన్నారట. మా ఇంట్లో కోడిగుడ్లు, బాతుగుడ్లు తప్పించి ఈ వెర్రిగుడ్లు, పిచ్చిగుడ్లు లేవే!

ఉపాధ్యాయుడు—వెరీగుడ్ అన్నానండీ!

—బి. సీతారామాంజనేయులు
(హైదరాబాదు)

స్నానంచేసి వచ్చి సోఫాలో కూర్చున్నాడు. సుభద్రమ్మ ఎదురుగా కూర్చుంది. సరళ టిఫిన్ కాఫీ పట్టుకువచ్చి టీపాయ్ మీద పెట్టింది.

"ఈఅమ్మాయి ఎవరు" అన్నాడు సరళను చూచి.

"మన సరోజ కూతురు - పాపం! తల్లిదండ్రులను చిన్నతనంలోనే కోల్పోయింది."

"ఓహో! సరోజ కూతురా! ఆమెపోయి ఎంత కాలమైందేమిటి?"

"సంవత్సరంపైన అయ్యింది - ఇంటివద్ద అంతా బావున్నారా?"

"బాగానే ఉన్నారు."

"రవి?"

"వాడికేం - పూలరంగడిలా ఉన్నాడు- కాఫీ బాగుంది. అమ్మడూ! ఎలాగన్న నీకు వంట పని బాగా చేతనవును" అన్నాడు తనింటిదగ్గర కాఫీని జ్ఞప్తికి తెచ్చుకొంటూ.

"నేను కాదన్నయ్యా - చేసింది. సరళ చేసింది. ఇంటి పనులలో వంటపనులలో అది ఘట్టు."

"అల్లాగా" అంటూ బద్ధకంగా వళ్లు విరుచుకొని" అమ్మడూ! రాత్రి నిద్రలేదు - నిద్రపోవాలి - నాపెట్టె అవి ఎక్కడ పెట్టారు." అన్నాడు.

"పైన మేడ గదిలో పెట్టాను పెద్ద నాన్నా" అంది సరళ.

సరళకేసి చూసి మేడపైకి వెళ్లిపోయాడు ఆయన.

......................

మేడపైన పిట్టగోడకు దగ్గరగా మంచం వేసుకొని బరువుగా పండుకొన్నాడు గంగాధరం. గుడ్డివెన్నెల-అతని చేతనున్న రేడియం వాచి ధగ ధగా మెరుస్తూంది. మంచినీళ్ళున్న చిన్నకూజాను బల్లపై పెట్టి పోతున్న సరళను చూసి- "ఇదిగో అమ్మాయి- సుభద్రను పిలు" అన్నాడు.

ఇంతలో సుభద్ర అక్కడకు వచ్చింది.

"ఏమన్నయ్యా - లైటు వేసుకోలేదేమి" అంటూ స్విచ్ నొక్కింది. గంగాధరం లేచి కూర్చున్నాడు.

"తలనొప్పి తగ్గిందా?" అంది.

"తల నొప్పికేంగాని—అమ్మడూ! వాళ్ల పెళ్లిమాటేంచేశావ్?"

"ఎవరిది—రవిదా!"

"ఆ వాడిదే"అని మళ్ళీ ఇట్లా అన్నాడు. "సుమనకొ చదువు పూర్తయింది. ఇకవీడికా ఈ సంవత్సరంతో పూర్తి అయిపోతుంది. వచ్చే—నెలనుండి కాలేజీలు వాడి పరీక్షలు."

ఈ మాటలు రవిగదిలో కూర్చున్న సరళకు స్పష్టంగా వినుపించుతున్నాయ్.

సరళ గుండె దడదడా కొట్టుకుంటూంది. పాప సుఖంగా నిద్రపోతున్నది.

# సరళ రేఖ

"ఈ ఎండలలో వీళ్ళపెళ్లి చేసివేస్తే ఆ కాస్త బరువు తొలగిపోతుంది మనకు" అని చెప్పి సుభద్రమ్మకేసి చూశాడు.

"రవి పెద్దవాడైనాడు-వాడి అభిప్రాయం తెలుసుకోవాలిగా అన్నయ్యా!"

"వాడి అభిప్రాయం వాడికేం తెలుసు కుర్రనాగన్న-నీ అభిప్రాయం చెబుదూ" అన్నాడు సూటిగా.

సుభద్ర నెమ్మదిగా అంది "మీ బావే బ్రతికుంటే నాకు ఈ సమస్య ఉండేదికాదు. నాకు ఏం చెయ్యాలో తోచటంలేదు. అయినా అడిగావు గనుక చెప్పతున్నాను, సరోజ కూతుర్ని రవి కిచ్చి చేయమని మీ బావకోరారు—మీ బావ..."

సుభద్రమాటకు అడ్డువచ్చి "అయితే కొంప తీసి దీన్ని రవికిచ్చి పెళ్లి చేస్తావా?" అన్నాడు.

"ఏం ఎందుకు చెయ్యకూడదూ! నీ కూతురెంతో ఇది అంతే-సరోజకు జరిగిన అన్యాయానికి మీ బావ చివరి రోజులలో కుమిలి పోయారు. దాని కూతురుకు నేను అన్యాయం చేయను. సరళకు అన్యాయం చేస్తే మీబావ సరోజ నన్ను క్షమించరు" అంటూ కన్నీళ్లు పెట్టుకొంది సుభద్రమ్మ.

గంగాధరం మాట్లాడకుండా కూర్చున్నాడు. అతని ముఖం కోపంతో ఎర్రబారి పోయింది. గోడ గడియారం "టిక్" "టిక్" మని భయంకరంగా శబ్దం చేస్తున్నది.

"ఇంతవరకు నన్నెందుకు మాయపుచ్చావు" అన్నాడు కోపంతో కఠినంగా.

"నేనెవర్ని మాయపుచ్చలేదు. అది అనాథ. తల్లీ తండ్రీలేనిది. అలాంటి దాన్ని ఎక్కడకు తరుముతావు చెప్పు. నీవే ఈ నా స్థానంలో ఉంటే ఇటా మాట్లాడుతావా?"

"ఎందుకు తరిమి వేయడం. ఏదో ఒక సంబంధం చూసి ముడిపెట్టు......చిన్నప్పట్నుంచి దానికి ఆశలు పెట్టావు. అప్పుడే అది చిన్న బంగ్లాను మూసింది రవిడిస్పెన్సరీకి. ఈసంగతి తెలుస్తే అది ఎంత బాధ పడ్తుంది. ఇప్పుడు నీవు చేస్తున్నది బాగులేదు. జాగ్రత్తగా ఆలోచించు.

ప్రక్కనే ఉన్న సూరమ్మ "అదేమిటి బాబూ! అబ్బాయిగారు ఇక్కడే ఆసుపత్రి పెడతానన్నారు" అంది.

"నీవు నోరుమూసుకో-నీకేం అవసరం. ఎక్కడ ఉండవలసినవాళ్ళు అక్కడే ఉండాలి" అని కోపంతో లేచాడు.

పిడికిలి బిగించి "ఇదే చెపుతున్నాను అమ్మడూ! నేను కోరింది నీవు ఒప్పుకుంటే సరేసరి— నామాట వినకుండా నీ కిష్టమొచ్చినట్లు ఈ కార్యం జరిపితే—నీకూ-నాకూ బంధుత్వం తెగిపోయిందన్న మాటే-జాగ్రత్తగా ఆలోచించుకో" అన్నారు.

"నీ వింత స్వార్థపరుడ వనుకోలేదు... ఊరికే ఆవేశపడకు. ఎందుకూ ఈ వాదోపవాదాలు-ఇదే ఆఖరిసారిగా చెప్పతున్నాను. రవికి మా సరళను ఇచ్చి పెళ్లిచేస్తాను. మన రక్త సంబంధాలు పోయినాసరే" అంటూ అక్కడ్నించి వెళ్లిపోయింది సుభద్రమ్మ.

గంగాధరం కోపంతో ఇల్లు అదిరిపోయేటట్లు అరిచాడు-తిట్టాడు.

సుభద్రమ్మ విసురుగా పోయింది.

మెట్లు దిగుతూంటే రవి గదిలోంచి ఏడ్పు వినిపించింది. సుభద్రమ్మ రవి గదిలోకి వెళ్లింది. రవి పక్కపై రేఖ సుఖంగా నిద్రపోతున్నది. సరళ బల్లపై తలపెట్టి వెక్కి వెక్కి ఏడుస్తూంది. సుభద్రమ్మ నెమ్మదిగా వెళ్ళి సరళ తలనిమురుతూ "ఎందుకమ్మా ఏడుస్తావు! నేనుండగా నీకేం కష్టంరాదు తల్లీ" అంది మృదువుగా.

"అత్తా! నాగురించి ఎందుకత్తయ్యా పెద్ద నాన్నతో పోట్లాట పెట్టుకున్నావ్. సుమ అక్కనే ఇచ్చి రవి బావకు పెళ్లి చేద్దాము" అంది దుఃఖం ఆపుకొంటూ.

"ఎందుకమ్మా అనవసరంగా మనస్సు పాడుచేసు కొంటావు. నీకెందుకే ఈగొడవలు నీవు నిశ్చింతగా ఉండు. చూడు మొఖమెంత బరువుగా ఉందో. పద అప్పుడే 12కి అయింది." అంటూ పాప నెత్తుకొని సరళతో పడకగదిలోకి పోయింది.

## 5

సాయంత్రం కాలేజీనుండి నేరుగా ఇంటికి చేరుకున్నాడు రవి. హాలులో గంగాధరం ఏదో చెప్పతూంటే శాంతమ్మ వింటూంది. రవి రాగానే ఎవరూ మాట్లాడకుండా కూర్చున్నారు. రవి తిన్నగా మేడ మీదున్న తన గదిలోకి పోయాడు. రికార్డులను రేక్ మీద పెట్టి బట్టలు మార్చుకొని స్నానానికి క్రిందకు వచ్చాడు. హాలులో ఎవరూ లేరు. స్నానం చేసి హాలులోఉన్న వారపత్రికను తీసికొని తన గదిలోకి పోయాడు. టేబుల్ పై లెటరుంది. సరళ వ్రాసిన కవరు. పత్రికను ప్రక్కనుపెట్టి కవరుచించాడు.

"ప్రియమైన బావకు!

ఇక్కడ అమ్మ, పాప అంతా బాగానే ఉన్నారు. మీరు క్షేమమని తలుస్తాను. నిన్న ఉదయం పెద్దనాన్న (శేఖరన్న నాన్నగారు) వచ్చారు. రాత్రి చాలా గొడవైంది. అమ్మపై పెద్దపెద్ద కేకలు వేశారు. అమ్మకూడా కఠినంగానే సమాధానమిచ్చింది. నన్ను మీకిచ్చి చేస్తానంటే పెద్దనాన్న కోపంతో చిందులుత్రొక్కి "నీవు నా మాట వినకుండా నీ ఇష్టమైనట్లు ఈ కార్యం జరిపితే నీకు నాకూ బంధుత్వం తెగిపోయిందన్నమాటే" అని

గట్టిగా చెప్పారు. సూరమ్మ వీడో అందని దానిపై విరుచుకుపడ్డారు. మరునాడు ప్రొద్దుట ఎవరితో చెప్పకుండా తిరిగివెళ్లిపోయారు. మాకు చాలా భయంగా ఉంది. అక్కడ ఏం గొడవజరుగుతుందో అని. ఇంతే సంగతులు.

ఇట్లు,
సరళ.

ఆ ఉత్తరాన్ని డ్రాయరులో పెట్టాడు. ఇందాక హాలులో ఆ విషయంగురించే నన్నమాట వారిఆలోచనలు. ఇందుకే నన్నమాట మామయ్య కనిపించలేదు ఆ నాలు రోజులు. ఎక్కడికో వెళ్ళాడనుకొన్నాడు. ఇంటికి వెళ్ళాడా! అంతా ఈయన ఇష్టం గాబోలు. మహా పెద్దమనిషి తయారయ్యాడు. ఎవర్ని భయపెడతాడు.

"అబ్బాయిగారూ! అమ్మగారు భోజనానికి రమ్మంటున్నారు" అంటూ నౌకరొచ్చాడు.

"పద వస్తున్నా" అంటూ వాడివెనకనే వెళ్ళాడు.

హాలులో సుమన స్నేహితులతో కబుర్లు చెప్తున్నది. రవిని చూడగానే ముందుకు వచ్చి "ఈయనే-మా బావ రవి" అంటూ వారికి పరిచయం చేసింది.

"బావా! ఈమె వరం-మా లేడీస్ క్లబ్ సెక్రటరీ. ఈమె రమ, ఈమె క్రాంతి-ఈమె మతి-ఈమె..."

"సరే సుమనా! నాకు చాలా పని ఉంది. మీతో కబుర్లు చెప్పడానికి నాకు తీరిక లేదు" అంటూ పోబోయాడు.

"రవిగారూ! మరేంలేదు! రేపు సాయంత్రం మా క్లబ్ వార్షికోత్సవం. మీరు తప్పకుండా రావాలి" అంటూ వరం ఇన్విటేషన్ కార్డు ఇచ్చింది.

"థాంక్స్-నాకు తీరికలేదండీ-క్షమించాలి."

"అదేం కుదరదు బావా-నేను తీసికొని వస్తాగా" అంది సుమన వరంతో.

వాళ్లు టా! టాలు. ఫీ-ఫీలు చెప్పుకుంటూ వెళ్లిపోయారు. సుమన వాళ్లను సాగనంపి తిరిగి వచ్చింది. రవి భోజనం ముందు కూర్చున్నాడు. సుమన డ్రస్సు మార్చుకొనుటకు పోయింది. భోజనం చేస్తున్న రవిని చూచి "ఏమయ్యా-పెళ్ళి కూతురు స్థిరపడిందటగా" అంది శాంతమ్మ.

"ఎవరు చెప్పారు అత్తా?"

"ఏం తెలియనట్లు మాట్లాడుతావేం బాబూ. మీమామయ్యతో మీ అమ్మ చెప్పిందట-సరోజ కూతుర్నిచ్చి చేస్తానని"

"........................"

"మా అమ్మాయి నీకు నచ్చలేదా-రవీ?"

"నచ్చలేక కాదమ్మా-నాకా ఉద్దేశం ఎప్పుడూ లేదు."

"పోనీ రవీ జీవితంతో సంబంధించినది. చేసుకొన్న వాళ్లి ఇష్టప్రకారం జరిగితేనే కానీ వాళ్ళ సంసారాలు సుఖంగా పోవు" అంది నిట్టూర్పుతో.

"........................"

"పెళ్ళికన్నా పిలుస్తావా-రవీ?"

"అదేమిటి అత్తా! మేం అంతకఠినాత్ములం కాదు" అన్నాడు బాధగా.

"మరేం అనుకోకు రవీ-నవ్వుతాల-"

"అబ్బో ఎంత ఉదారపరులు-తడిగుడ్డతో గొంతుక కోస్తారు" అంది కోపంతో సుమన.

రవి తలెత్తి ఆమెకేసి చూసి అన్నాడు "నేను ఎవరి గొంతుకా కోయలేదు."

"ఇప్పుడు చేస్తున్న పనేమిటో - ఇది గొంతుక కోయటం కాదా?"

"నేను నీకేమీ-మాట ఇవ్వలేదుగా?"

"ఊరుకోవే-నీకెందుకు ఈ విషయాలు" అంది శాంతమ్మ కూతుర్ని వారిస్తూ.

"నాక్కాకపోతే మరెవరికి-తిన్నయింటి వాసాలు లెక్కపెట్టేరకం."

"సుమనా! నోరుముయ్యి-నాకేంగతిలేక మీఇంట్లో తినడంలేదు-" అన్నాడు కోపంగా.

"ఛీ-ఈలాంటి అభిప్రాయాలు మీలో ఉంటే-నేను ఇక్కడ ఉండేవాడినే కాదు" అంటూ లేవబోతుంటే శాంతమ్మ అడ్డుపడి "నాపై ఒట్టుబాబూ-లేవకు-దానిమాటలకేం లే-రవీ-నామాట విను" అని బలవంతంగా కూర్చోపెట్టింది.

## కల

### వి. ఎస్. ఎన్. మూర్తి

కర్చుచేయుదమన్నకానియైనను లేదు,
కలలోననాసరదరోజు తీరుచునుండు,
ప్రేమించిమాటాడ ప్రియురాలు లేదు,
కన్నతల్లియులేదు తండ్రియును లేదు.
మిత్రమైనాలేదు మాటాడుటకు నను,
కల యొక్కటే నాకరువులనుతీర్చు.
లచ్చిలేమినియైన భరియింప గలగాని
కలలలేమిని నేను భరియింపలేను.

"పోవే-అవతలికి పో-ఏమాటనాలో తెలియదు - చదువుకుంది - చదువు-" అంటూ కూతుర్ని కోప్పడింది.

"ఈ మహా అందగాడు లేకపోతే. ఇంక ఎవరూ లేరుకాబోలు - ఈ ప్రపంచంలో. మాక్లబ్ కురా-నాకోసం ఎంతమంది క్యూలో నుంచుంటారో తెలుస్తుంది." అంది ఉక్రోషంతో విసురుగా పోతూ!

"సిగులేనిదానా! భయంభక్తీ లేకుండా తిరుగుతూ - ఇంకా కబుర్లు చెప్తుతుంది." అంటూ శాంతమ్మ విసుక్కుంది.

రవి మనస్సుకు చాలా బాధకలిగింది సుమన మాటలకు. వేరే రూంతీసికొని పోదామంటే అత్తయ్య ఒప్పుకోదు. తనకైన ఖర్చంతా వీళ్ళకు ఇచ్చివేయాలి.

"ఒరేయి - రవీ!" అంటూ వచ్చాడు గంగాధరం. ఇంక ఈయనతో కాబోలు గొడవ అనుకొన్నాడు.

"మొన్న పనిమీద వైజాగ్ వెళ్తూ - మీ ఇంటికి వెళ్ళారా! మీ అమ్మ చేస్తున్న పని విన్నావా! ఆ పిల్లనిచ్చి నీకు చేస్తుందట" అన్నాడు ఆశ్చర్యంతో.

రవికేం జవాబు చెప్పాలో తోచలేదు.

"దానికి మతి పోతుందేమో" అన్నాడు గంగాధరం మళ్ళీ.

"అమ్మచేస్తున్న పని మంచిదే మామయ్యా" అన్నాడు ప్రాణం ఉగ్గబట్టి.

"నీకూ ఇష్టమేనన్నమాట-ఒరేయి రవీ-ఇంతకాలం నిన్ను పోషిస్తూ చదవు చెప్పిస్తుంటే-ఇదా మీరు చేస్తున్న పనీ-ఇదిరా-కృతఘ్నుడా" అన్నాడు కోపంతో.

"మామయ్యా-ఆపు అక్కడితో - నేను ఇక్కడ తింటున్నానని కష్టంగా ఉంటే - అమ్మ డబ్బిస్తానంటే వద్దన్నా వెందుకు - ఇప్పుడు దెప్పటం ఎందుకు - నీడబ్బు అంతా లెక్కచూసి నీకిచ్చివేస్తాం-దానివిషయంలో మరేం మాటాడకు" అన్నాడు ముందుకు వచ్చి.

"నన్ను తిడతావురా-వెధవా! విశ్వాస ఘాతుకుల్లారా" అంటూ మరీ రెచ్చిపోతున్నాడు ఆయన.

"పెద్దవాడవని ఊరుకొంటూంటే-మితిమీరుతున్నావ్-జాగ్రత్త" అన్నాడు రవి కోపాన్ని దిగమింగుతూ.

"పోరా నాయింట్లోంచి-లేకపోతే గెంటుతాను" అన్నాడు గంగాధరం మీదకొచ్చి.

"నేనే తక్షణం వెళ్ళిపోతాను" అంటూ తనసామానంతా గబగబా సర్దుతున్నాడు.

శాంతమ్మ అడ్డురాబోతే గంగాధరం ఆమెను క్రిందకు గెంటివేశాడు.

* * *

మేడంతా ట్యూబ్ లైట్లతో ధగధగా మెరిసిపోతున్నది. శేఖర్ రవి స్నేహితులు వస్తున్న పిన్నపెద్దలను ఆహ్వానిస్తున్నారు-రికార్డుల సంగీతంతో ఊరంతా దద్దరిల్లిపోతున్నది. రవి పెండ్లిపీటలపై కూర్చున్నాడు.

పూర్వం లేడిపిల్లలా చెంగ్ చెంగున మేడమెట్లు దిగిన సరళ రవిక్లాసుమేట్సు వనజ - గిరిజ - జలజలమధ్య తలొంచికొని నెమ్మదిగా మెట్లు దిగుతూంది. చివరి మెట్టువద్దకు వచ్చేటప్పటికి పాపరేఖ ఎదురువచ్చి 'వదినా' అంటూ సరళను కావలించుకొంది. నవ్వుతూ మెరుస్తున్న పాపకళ్ళలోకి సరళ చూసింది. సరళ రేఖల వదనాలపై చిరునవ్వు వెలిసింది. ★